క్లుప్తంగా

ఘనంగా కళాశాల వార్షికోత్సవం



నిజామాబాద్అర్బన్: నగరంలోని వాణి వొకేషనల్ జూనియర్‌కళాశాల వార్షికోత్సవం మంగళశారం మున్నూరుకాపు హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వమించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ పుల్గం స్వప్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యంత్రాలను వినియోగించుకోవాలి



బాల్కొండ: మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్‌పీవో)కు స్పైస్ బోర్డు ద్వారా 90 శాతం సబ్సిడీపై రెండు పసుపు ఉడికించే యంత్రాలు, రెండు పసుపును పాలిష్ చేసే యంత్రాలు వచ్చినట్లు చైర్మన్ నాగులపల్లి రాజేశ్వర్ మంగళవారం తెలిపారు. రైతులు యంత్రాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పైస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ సుందరేషన్, ఉపాధ్యక్షుడు చిన్నయ్య, డైరెక్టర్లు నర్సయ్య, రాజేశ్వర్, గణేశ్, సీఈవో ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకు వినతి



పెర్కిట్: నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ నవ నిర్మాణ్ విద్యార్థి సేనా నాయకులు మంగళవారం ఎంఈవో రాజాగంగారాంకు వినతి పత్రం అందజేశారు. ప్రత్యేక రోజుల పేరిట విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు వెంకటేశ్ నాయక్, దిలీప్, సాయి కిశోర్, వికాస్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో వర్క్‌షాప్



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్ట్ రిపోర్టు ప్రిపరేషన్ అనే అంశంపై వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌నకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజ్ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ వై రామకృష్ణ, రాజ్‌కుమార్ పిళ్లై పాల్గొని ప్రాజెక్ట్ రిపోర్టు ఎలా తయారు చేయాలో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుప్రసాద్, డాక్టర్ లింగన్న, రాజ్ కుమార్, అంబర్‌సింగ్, శ్యామ్‌కుమార్, మధు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపిక



బాల్కొండ: జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్ పోటీలకు ముప్కాల్ మండలం రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని అంకిత ఎంపికైంది. పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సభలో విద్యార్థిని అంకితను ఎంఈవో జక్కుల రవి, ఉపాధ్యాయులు అభినందించారు. పుదుచ్చేరిలో నిర్వహించిన సౌత్ ఇండియా స్థాయి సైన్స్‌ఫేర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. విద్యార్థినిని గైడ్ చేసిన ఉపాధ్యాయుడు మల్లేశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన



బోధన్ టౌన్: పట్టణ శివారులోని డంపింగ్ యార్డును సబ్‌కలెక్టర్ వికాస్ మహతో మంగళవారం పరిశీలించారు. డంపింగ్ యార్డులో చేపడుతున్న బయోమైనింగ్, వర్మి కంపోస్ట్, డీఆర్సీసీ ప్లాంట్లను పరిశీలించి పలు వివరాలను కమిషనర్ వెంకట నారాయణను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డులో చేపడుతున్న డీఆర్సీసీని ఇంకా మెరుగుపర్చాలని సిబ్బందికి సూచించారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

- సర్కిళ్ల వారీగా బృందాల ఏర్పాటు
- పెండింగ్ బకాయిలు వసూలు చేస్తున్న సిబ్బంది
- 26 వేల మందికి నోటీసులు జారీ



నిజామాబాద్ సిటీ: నగర మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పన్ను వసూళ్లకు నడుం బిగించారు. మొండి బకాయిదారుల నుంచి పన్ను వసూలు చేసేందుకు స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం బల్దియా కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సర్కిళ్లవారీగా రివ్యూ చేశారు. ఆస్తి, నీటి పన్ను, మొండిబకాయిదారుల జాబితాతో పాటు బల్దియాకు చెల్లించాల్సిన పెండింగ్ జాబితాను సిద్ధం చేశారు. అధికారులు 26 వేల మందికి నోటీసులు అందిచేందుకు సిద్ధం కాగా ఇప్పటి వరకు 12 వేల మందికి నోటీసులు అందజేశారు. మరో రెండు రోజుల్లో మిగతా నోటీసులు సైతం అందజేయనున్నట్లు కమిషనర్ దిలీప్‌కుమార్ తెలిపారు.

స్పెషల్ డ్రైవ్‌లు..

బల్దియాకు రావాల్సిన ప్రస్తుత పన్నులతోపాటు పెండింగ్ బకాయిలు సైతం త్వరితగతిన వసూలు చేయనున్నారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌లను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ టీంలు పన్ను వసూళ్లపైనే దృష్టి సారించనున్నారు. రోజువారి వసూళ్లను అకౌంట్ సెక్షన్‌లో జమచేయనున్నారు.

బల్దియాలో 5 సర్కిళ్లు

బల్దియాలో 5 సర్కిళ్లు ఉన్నాయి. సర్కిళ్ల వారీగా టీమ్‌లను ఏర్పాటు చేశారు. డిప్యూటీ కమిషనర్, అడిషనల్ కమిషనర్, మున్సిపల్ ఇంజినీర్, ఏఈలను నోడల్ ఆఫీసర్లుగా నియమించారు. ఇందులో బల్దియాలో పనిచేసే ప్రతి ఉద్యోగిని నియమించారు.

రూ. 40 కోట్లు వసూలు చేయాలి

బల్దియాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సుమారు రూ. 40 కోట్ల పన్నులు రావాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు సుమారు రూ. 18 కోట్ల పన్ను వసూలు చేశారు. మిగతా రూ. 22 కోట్ల పన్నులు రాబట్టాలి. దీంతో పాటు పెండింగ్‌లో ఉన్న మొండి బకాయిలు రూ. 58 కోట్ల వరకు రావాల్సి ఉంది. ప్రస్తుత పన్నులతోపాటు పెండింగ్ బకాయిలు సైతం వసూలు చేయాలని సూచించారు.

పన్నులు చెల్లించకుంటే..

మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన షాపులు నిర్వహించేవారు వెంటనే పన్నులు చెల్లించాలని అధికారులు సూచించారు. పన్నులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసేవారి దుకాణాలను సీజ్ చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

దుకాణాలు సీజ్ చేస్తాం



దుకాణదారులు పన్నులు చెల్లించకుండా ఇబ్బందులు పెట్టొద్దు. అలా చేస్తే దుకాణాలను సీజ్ చేస్తాం. కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన పన్నులు చెల్లించాలి. నీటి, ఇంటి, ఆస్తిపన్నులు వెంటనే చెల్లించాలి. దీని కోసం ప్రత్యేకటీమ్‌లను ఏర్పాటు చేశాం.

– దిలీప్‌కుమార్, బల్దియా కమిషనర్

మండలాభివృద్ధికి నిధులు మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న చిన్నారెడ్డి

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి రూ.12 కోట్ల నిధులు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల్లో త్వరలోనే రూ.12 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో వసంతరావు, గంగారెడ్డి, కనక రవి, సర్సారెడ్డి, వినోద్, వెంకటేశ్, పురుషోత్తం రెడ్డి, శ్రీధర్, విఠల్, రాజేందర్, కిషన్ నాయక్, రూపాల గంగారెడ్డి, లక్ష్మణ్, జితేందర్ నాయక్, రెక్కల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



సిరికొండ: బ్యాంక్ ఆఫ్ బరోడా కొండాపూర్ శాఖ ఆధ్వర్యంలో ముషీర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాంక్ మేనేజర్ మల్లేశ్ పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. పాఠశాలకు స్టేషనరీని అందచేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది ప్రణయ్, రవికుమార్, గ్రామ యువకులు గురిజెల నరేందర్, పీరు, మోహన్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



చిన్నవాల్గోట్‌లో..

ధర్పల్లి/ సిరికొండ: ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారు సీఎంఆర్‌ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాయకులు గడ్కోల్ భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు. సిరికొండ మండలంలోని చిన్నవాల్గోట్‌లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, బడాల మహిపాల్, దడివె చిన్నగంగారాం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. తూప్రాన్‌లో ఈ నెల 29 నుండి 31 వరకు నిర్వహించే 68వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్ అండర్–14 పోటీల్లో పి వర్షిత్, డి ప్రదీప్ పాల్గొననున్నారు. పాఠశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ నర్సయ్య మంగళవారం అభినందించారు. ఉపాధ్యాయుడు గంగారెడ్డి, పీఈటీలు అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

బల్దియా కమిషనర్ సీసీగా ఇర్ఫాన్



నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ క్యాంపు క్లర్క్ (సీసీ)గా మహ్మద్ ఇర్ఫాన్ అహ్మద్‌ను నియమించారు. ఇదివరకు సీసీగా ఉన్న రాకేష్‌ను ఇంజినీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఎస్టాబిలిష్‌మెంట్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ ఇర్ఫాన్ అహ్మద్‌ను కమిషనర్ సీసీగా నియమించారు. ఇర్ఫాన్‌ను పలువురు ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు. బల్దియాలో ఉద్యోగుల ప్రక్షాళనను కమిషనర్ దిలీప్ ప్రారంభించారు. ముందుగా సీసీతో మొదలు పెట్టి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రక్షాళన కూడా త్వరలో చేపట్టనున్నట్లు తెలిసింది. విధులపై నిర్లక్ష్యం వహించినవారిపై చర్యలు తప్పవని కమిషనర్ దిలీప్‌కుమార్ హెచ్చరించారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: జేసీఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ వైస్ చైర్మన్‌గా జిల్కార్ విజయానంద్‌ను సోమవారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించిన జోన్ సమావేశంలో నియమించారు. 2025 సంవత్సరానికి గాను జోన్ చైర్మన్ డీవీఎస్పీ గుప్తా విజయానంద్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. అలుమ్ని క్లబ్ లో తనకు స్థానం దక్కడం సంతోషంగా ఉందని విజయానంద్ పేర్కొన్నారు. తనకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంజలి గుప్తా, సునీల్ కుమార్, మనోజ్ టక్కర్, కమల్ కుమార్, కిరణ్ బంటు, చతుర్వేది, నవీన్, శ్రీనివాస్ వీరబొమ్మ, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్యాంసుందర్, చంద్రశేఖర్, లావణ్య, పద్మశ్రీనివాస్, ఆనంద్ సోమని తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



నిజామాబాద్ సిటీ: గ్రామాల అభివృద్ధికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ.. రూరల్ గ్రామాల అభివృద్ధికి రూ.10కోట్ల20 లక్షల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించాలని తెలిపారు. ఈ నిధులతో రోడ్లు, సీసీ డ్రైన్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ఎమ్మెల్యే భూపతిరెడ్డి తిరుగుతూ సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు భోజన్న, కుమార్‌రెడ్డి, గూపన్‌పల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.

అలరించిన దేశభక్తి కవిసమ్మేళనం



కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

నిజామాబాద్ రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో మంగళవారం నిర్వహించిన దేశభక్తి కవిత్వం అందరినీ అలరించింది. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అరుణ్ కుమార్ శర్మ అధ్యక్షతన జరిగిన కవి సమ్మేళనానికి ప్రముఖ పద్య కవి గణపతి అశోక్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశభక్తి గురించి ప్రతికవి తన రచనల్లో తప్పకుండా రాయాల్సినటువంటి అంశంగా పొందుపరుస్తు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, చింతల శ్రీనివాస్ గుప్తా, తంగుడిగె శ్రీనివాస్, తిరుమల శ్రీనివాస్, ఇప్పకాయల సుదర్శన్, సాయిప్రసాద్, స్వర్ణ సమత, సంధ్యారాణి, అరుంధతి, ఎనగందుల లింబాద్రి, నక్షత్రం సత్యనారాయణ స్వామి, చెన్న శంకర్, డాక్టర్ పోత్నూరి లక్ష్మణ్, బోర్గాం విద్యార్థులు, కవులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగుతున్న క్రికెట్ లీగ్



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వెల్నెస్ హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగుతోంది. మంగళవారం క్రికెట్ టోర్నీకి ఏసీపీ వెంకట్‌రెడ్డి హాజరై మ్యాచ్‌ను వీక్షించారు. బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. క్రీడలను ఒక భాగంగా అలవాటు చేసుకోవాలని, క్రీడలతో ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో బోదు అశోక్, విపుల్‌గౌడ్, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గంగాధరశాస్త్రికి ఆహ్వానపత్రిక అందజేత



సుభాష్‌నగర్: నగరంలోని అమ్మవెంచర్‌లో నిర్మించనున్న వారాహీమాత ఆలయ శంకుస్థాపన కార్యక్రమ ఆహ్వానపత్రాన్ని ప్రముఖ గాయకుడు, భగవత్ ఉపన్యాసకులు ఎల్‌వీ గంగాధరశాస్త్రికి ఆలయ కమిటీ ప్రతినిధి మంచాల జ్ఞానేందర్ మంగళవారం హైదరాబాద్‌లో అందజేశారు. ఫిబ్రవరి 10న నిర్వహించనున్న ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఆయనకు వారాహీ మాత చిత్రపటాన్ని బహూకరించారు.

విజేతలకు బహుమతులు అందజేత



విజేతలకు బహుమతులు అందజేస్తున్న రాంబాబు

తెయూ(డిచ్‌పల్లి): తెయూ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేల్ ఉత్సవ్–2025 క్రీడా పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు విజేతలకు బహుమతులను అందజేశారు. సమాజంలో మత్తు పదార్థాలకు, మాదద్రవ్యాలకు బానిసై ఎంతోమంది విద్యార్థులు తమ ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద లాంటి మహనీయుల జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కాలేజీ క్యాంపస్‌లో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడం ఏబీవీపీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రెంజర్ల నరేష్, సంపత్, శివ, అమృతచారి, సాయికుమార్, మోహన్, సమీర్, అక్షయ్, నవీన్, అజయ్, అనిల్, నరేందర్, నాగరాజు, సచిన్, సాయిరామ్, సునీల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ధ్యేయం



నిజామాబాద్ రూరల్: మహిళా సాధికారతే ధ్యేయమని ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య అన్నారు. మంగళవారం మల్లారం సెక్టార్ ముబారక్‌నగర్ జెడ్పీ హైస్కూల్‌లో మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీబచావో–బేటీపడావో పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. బేటీబచావో – బేటీపడావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యత, ఆడపిల్లల చదువు, బాల్యవివాహాలు, ఆల్ హెల్ప్ లైన్ నంబర్స్ బాలికలు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సీత, బాబురావు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,500	వెండి(కిలో)	94,800
22 క్యారెట్స్	76,275		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	35	60
బీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	35	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	60	100
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.30, 4.30, 7.20, 10.00
స్క్రీన్-2	ఐ డెంటిటీ(తెలుగు)-1.30 డాకు మహారాజు(తెలుగు)-4.30 10.20 గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20
స్క్రీన్-3	స్కై ఫోర్స్(హిందీ)- 11.00, 1.50, 4.50, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	స్కై ఫోర్స్(హిందీ)-10.50, 1.35, 7.25, 10.10 డాకు మహారాజు (తెలుగు)- 4.20
స్క్రీన్-3	తొలిమనను(తెలుగు)-11.05 గాంధీ తాత చెట్టు(తెలుగు)-2.10 8.00 గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40 హత్య(తెలుగు)-10.30
స్క్రీన్ -4	డియర్ కృష్ణ(తెలుగు)-11.00 ఐ డెంటిటీ(తెలుగు)-1.45 హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00 డాకు మహారాజు(తెలుగు)-7.20 పుష్ప-02(తెలుగు)-10.25
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	స్కై ఫోర్స్(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

సంక్షిప్తం

పన్ను ఎగవేతదారులకు కొమ్ముకాస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ: నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల బకాయిలదారులకు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ కొమ్ముకాస్తున్నారని బీఎల్‌పీ నాయకుడు వెంకట్ విమర్శించారు. కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన రూ. కోట్ల ట్యాక్సులను కొంత మంది బడా వ్యాపారస్తులు చెల్లించడం లేదని తెలిపారు. సమాచారం చట్టం కింద సమాచారం కోసం దరఖాస్తు చేయగా అసంపూర్తి సమాచారం ఇచ్చారని మండిపడ్డారు. వీరి నుంచి డబ్బులు తీసుకుని బల్దియా ఆదాయానికి గండి కొడుతున్నారని, మొండి బకాయిదారులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. బల్దియా డిప్యూటీ కమిషనర్‌పై కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

నిజామాబాద్‌అర్బన్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూపీఎస్ విధానాన్ని అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. అనంతరం యూపీఎస్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమాల్లో కత్రి విక్రమ్‌సింగ్, దేవళ్ల గోపాల్, ప్రసాద్, తారా సింగ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నిజామాబాద్ అర్బన్: జిల్లా బీసీ లెక్చరర్స్ అ సోసియేషన్ నూతన కమిటీ ఎన్నికైంది. మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్, రాష్ట్ర ప్రధా న కార్యదర్శి నరసింహ స్వామి సమక్షంలో ఈ కమిటీ ఎనుకున్నారు, జిల్లా అధ్యక్షుడిగా రాధాకిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షుడిగా శ్రీనాథ్, కో శాధికారిగా శ్రీనివాస్, గౌరవ సలహాదారుడిగా కృష్ణదాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బీసీ లెక్చరర్లు పాల్గొన్నారు.

కార్మికుల దీక్షలు ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పాత కలెక్టరేట్ ఎదుట 14 రంగాల కార్మికులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు కల్లెడి గంగాధర్ మాట్లాడుతూ.. 60 ఏళ్లు నిండిన వృద్ధ, భవన నిర్మాణ కార్మికులకు లేబర్ వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ ఆస్పత్రి సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో మహ్మద్‌రహీం, కూన గంగాధర్, బాబురావుషిండే, పెంచాల శ్రీనివాస్, ఎడ్ల ప్రభాకర్, సురేశ్ చారి, మందకృష్ణరాములు, పి వేణు, సత్య నారాయణ, సురేశ్‌చారి, ఓంప్రకాశ్, కార్మికులు పాల్గొన్నారు.

మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం



నిజామాబాద్అర్బన్: పద్మశ్రీ అవార్డు పొందిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు గంధవల నాగభూషణం, సంపత్, కృష్ణ, రాములు, కార్తీక్, బాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.